ప్రజాశక్తి
శనివారం 31 మే 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రామతీర్థం రిజర్వాయర్

రెండు రోజుల్లో ఒంగోలుకు తాగునీరు

'సాగర్' ఎస్ఈ వరలక్ష్మి

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం రిజర్వాయర్‌కు సాగర్ డ్యామ్ నుంచి నీరు వచ్చి చేరుతుందని, రెండు రోజుల్లో ఒంగోలు ఎస్ఎస్ ట్యాంకుకు మంచినీరు విడుదల చేస్తామని 'సాగర్' ఎస్ఇ వరలక్ష్మి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రామతీర్థం రిజర్వాయర్ నీటిమట్టం 81.4 మీటర్లు ఉందని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో 85.35 మీటర్లు అని తెలిపారు. ప్రస్తుతం పై నుండి డ్యామ్‌లోకి 850 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుందని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఒంగోలు-1, ఒంగోలు-2 సమ్మర్ స్టోరేజ్‌తో పాటు మంచినీటి చెరువులన్నింటినీ సాగర్ నీటితో నింపుతామని తెలిపారు. నీటిని కేవలం మంచినీటి చెరువులకే నింపాలని, వ్యవసాయానికి వినియోగించద్దని కోరారు.


జేసీతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఎయిర్‌పోర్టుకు భూసేకరణ వేగవంతం

జేసీని కోరిన ఎంపీ మాగుంట

8లో

పొగాకు రైతులను ఆదుకొనేందుకు

ఎస్‌టిసిని రంగంలోకి దించాలి..

- పొగాకు రైతులను ఆదుకునేందుకు ఎస్‌టిసిని రంగంలోకి దించాలి
- ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించాలి..
- రైతుల పంట కొనని కంపెనీలు పేదలను ఎలా ఉద్ధరిస్తాయి.?
- లోగ్రేడ్ కొనుగోలు చేస్తేనే రైతులకు గిట్టుబాటు..
- గిట్టుబాటు ధర కోసం రైతులు ఐక్యంగా ఉద్యమించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

పొగాకు వేలం కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ, పంగులూరు

పొగాకు రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టిసికి రూ.300 కోట్లు కేటాయించి.. రంగంలోకి దించి కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ధనవంతుల చేత పేదవాళ్లను ఉద్ధరించేందుకు పి-4 పథకాన్ని తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి చెబుతున్నాడని, రైతుల పంటలను కొనని కంపెనీలు పేదవాళ్లను ఎలా ఉద్ధరిస్తాయని ప్రశ్నించారు. శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధి బృందంతో కలిసి ఒంగోలు-2 (త్రోవగుంట) వేలం కేంద్రాన్ని వారు సందర్శించారు. వేలం నిర్వహణ తీరు, మార్కెట్‌లో లభ్యమవుతున్న ధరలు, తదితర అంశాలపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పొగాకు బోర్డు, ఐటిసి వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. ఐటిసి కంపెనీ రైతులకు సరైన ధర కల్పించకుండా నియంత్రిస్తోందని విమర్శించారు. పొగాకు ధర పతనం అవుతున్నా ఐటిసి షేర్ల ధర పెరగడం ఆంతర్యం ఏమిటని కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. రైతుల పక్షాన రైతు ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించినప్పుడు ఐదో, పదో పెంచడం, ఆ తరువాత ధరలు దిగజార్చడం పట్ల ఆయన అధికారులను కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు.

లోగ్రేడ్ అసలు కొనడం లేదని, 2లో

శ్రీనాథ్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

శ్రీనాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలి: విఎస్ఆర్

పంగులూరు: అప్పులబాధ భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న నల్లబర్లీ పొగాకు కౌలు రైతు తల్లపనేని శ్రీనాథ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని జనకవరం గ్రామానికి చెందిన కౌలు రైతు తలపనేని శ్రీనాథ్ ఈ నెల 24వ తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం జనకవరం వచ్చి శ్రీనాథ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన భార్య వందన, తల్లిదండ్రులు నరసమ్మ, హరిబాబులతో మాట్లాడారు. వ్యవసాయంలో వచ్చిన నష్టాలు, ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

జోరు వాన

- జిల్లాలో పలు చోట్ల ఓ మోస్తరు వర్షం
- ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు

ప్రజాశక్తి-ఒంగోలు, శింగరాయకొండ

ఒంగోలుతో పాటు జిల్లాలో పలు చోట్ల శుక్రవారం సాయంత్రం నుంచి పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలుల కారణంగా పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. శింగరాయకొండలో గాలివాన దెబ్బకు డాక్టర్ శివరామిరెడ్డి ఆసుపత్రి సమీపంలో ఉన్న చింతచెట్టు రోడ్డుపై పడిపోయింది. దీంతో శింగరాయకొండ నుంచి ఒంగోలు వెళ్లే వాహనదారులు ఒంగోలు నుంచి వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నెల్లూరు వైపు వెళ్లే బస్సులు అయితే జాతీయ రహదారి మీదే వెళ్లి ప్రయాణికులను మళ్లీ బస్టాండ్‌కు వచ్చి.. వదిలిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం సమయం కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి జెసిబి సహాయంతో చింతచెట్టును పక్కకు తప్పించారు. దాదాపు రెండు గంటల పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

శింగరాయకొండలో రోడ్డుకు అడ్డుగా పడిన చెట్టును ప్రొక్లయిన్‌తో తొలగిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

పొగాకు రైతులను ఆదుకునేందుకు ఎస్‌టిసిని రంగంలోకి దించాలి..

(మొదటిపేజీ తరువాయి)

గ్రేడ్ పొగాకు క్వింటాకు రూ.7500 తగ్గించి కొనుగోలు చేస్తున్నారని, ఇదే పరిస్థితి కొనసాగితే బ్యారన్‌కు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నష్టం వచ్చే ప్రమాదం ఉందని రైతులు బ్రహ్మారెడ్డి, పోలినేని ఆదినారాయణ తదితరులు సిపిఎం నేతల ఎదుట ఏకరువు పెట్టారు. ఈ నష్టాలు కంటే క్రాప్ హాలిడే ప్రకటించడం ఉత్తమమని రైతులు ఆవేదన చెందారు. లోగ్రేడ్ కొనుగోలు చేయకపోతే రైతులు కోలుకునే పరిస్థితి లేదన్నారు.

కొనుగోళ్ల ప్రక్రియ, మార్కెట్ ధరల గురించి వేలం నిర్వహణ అధికారి జె.తులసి, ఐటీసి, ఇతర కంపెనీల ప్రతినిధులతో శ్రీనివాసరావు చర్చించారు. మరో వారం రోజుల్లో విదేశీ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని లోగ్రేడ్ కొనే వీలుందని వేలం అధికారిణి పేర్కొన్నారు. ఈ అంశంపై శ్రీనివాసరావు తీవ్రంగా స్పందిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి నుంచి ముఖ్యమంత్రి వరకు హామీలు ఇస్తూనే ఉన్నారని, ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. మిర్చి రైతులకు ఇచ్చిన మద్దతు ధర హామీ అమలు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎటువంటి ప్రేమ లేదన్నారు. అప్పులపాలై పొగాకు రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, ఇటీవల మార్టూరు పర్యటించిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమీపంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు మనసు రాలేదని విమర్శించారు. గిట్టుబాటు ధర కోసం రైతులు ఐక్యమై పోరాటం చేయాలని సూచించారు. వేలం కేంద్రం సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరు జయంతిబాబు, పమిడి వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, కిలారి పెద్దబ్బాయి, బెజవాడ శ్రీనివాసరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘ జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఉపాధ్యక్షులు టి.శ్రీకాంత్, గోగినేని బసవపున్నయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గాలిలో దీపంలా వ్యవసాయం

పంగులూరు: దేశంలో రైతు సంక్షోభానికి వ్యవసాయ సంక్షోభానికి కారణం ప్రభుత్వ విధానాలేనని, ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలిలో దీపంగా మార్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం మండలంలోని జనకవరం గ్రామంలో జరిగిన నల్లబర్లీ పొగాకు కౌలు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి కొంటే ఈ బాధలు ఎందుకు, ఈ ఆత్మహత్యలు ఎందుకని నిలదీశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయటం లేదని, రైతుల కోసం గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం, రుణ విమోచన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా ప్రస్తుతం రైతులు పెనం మీద పడ్డారని, కౌలు రైతులు పొయ్యిలో పడ్డారని అన్నారు. కౌలు రైతుకు గుర్తింపు కార్డు కోసం భూ యజమాని సంతకాన్ని రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. అంతకుముందు నల్లబర్లి పొగాకు కౌలు రైతులు కుంచాల ఆదినారాయణ, గంధం నతానియేలు తమ ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, రైతు సంఘం సీనియర్ నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, తంగిరాల వెంకటేశ్వర్లు ,రైతు సంఘం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, తలుపునేని సుబ్బారావు, రామచంద్రరాజు, ఎడ్ల రవి, వీరవల్లి కష్ణమూర్తి, రఘు చంద్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు హక్కుపత్రం జారీపై శిక్షణ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు తహశీల్దార్ ఎం ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం గిద్దలూరు మండలం కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం జారీపై గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గిద్దలూరు మండలానికి 1,534 మంది కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలని టార్గెట్ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో కౌలు రైతులకు కౌలు కార్డులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భూ యజమానులతోపాటు కౌలు రైతులు కూడా ప్రభుత్వం ద్వారా అందే ప్రతి పథకంలో అర్హులు కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంట సాగుదారు హక్కు చట్టం తీసుకు వచ్చినట్లు తెలిపారు. కౌలు రైతులకు కూడా భూ యజమానులతో సమానంగా పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట నష్ట పరిహారం, కౌలు రుణాలు, ధాన్యం కొనుగోలు, సబ్సిడీపై విత్తనాల పంపిణీ మొదలైన పథకాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి రైతు సేవా కేంద్ర సిబ్బంది కౌలు రైతులకు తెలియజేసి సంబంధిత పత్రాలు తీసుకొని వీఆర్వోను సంప్రదించి కౌలు పత్రాలు పొందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జి భాస్కరరావు, వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కౌలు రైతుకూ గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-కొమరోలు

శుక్రవారం కొమరోలు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం (సిసిఆర్‌సి కార్డులు) జారీ చేయడం గురించి రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బందికి విధి విధానాలను తెలిపేందుకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కౌలు రైతులకు కార్డులివ్వాలి

కొమరోలు తహశీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సిసిఆర్‌సి ప్రకారం మండలం లోని ప్రతి కౌలు రైతుకు తప్పనిసరిగా కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. కొమరోలు మండలానికి 1074 సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీనికి సంబంధించి గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఎండోమెంట్ భూములకు కూడా కౌలు కార్డులు ఇవ్వవచ్చని, అసైన్మెంట్ భూములకు ఇవ్వరాదని తెలియజేశారు.

ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు, తండ్రి కొడుకులకు కౌలు కార్డు ఇవ్వకూడదని తెలియజేశారు. కొమరోలు మండల వ్యవసాయ అధికారి కె రాజశ్రీ మాట్లాడుతూ భూ యజమానులతో సమానంగా కౌలు రైతులు కూడా అన్ని పథకాల్లో అర్హులు చేసేందుకు పంట సాగు హక్కు చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. కౌలుకు పొలాలు చేసుకొనే రైతులు భూ యజమాని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్, కౌలు అగ్రిమెంట్, కౌలు దారు ఆధార్ కార్డు, ఫోటో, ఫోన్ నెంబర్ తీసుకొని గ్రామ రెవెన్యూ అధికారి లేదా గ్రామ వ్యవసాయ సిబ్బందిని కలిసి కౌలు కార్డు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె శిరీష, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని తిప్పాయపాలెం గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని కెవికె నోడల్ ఆఫీసర్ డాక్టర్ టీ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు, రాబోయే ఖరీఫ్‌కు రైతులు ఏవిధంగా శాస్త్రవేత్తల సలహాలతో చేసుకోవాలో తెలిపారు. అదేవిధంగా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూత అందించే వివిధ రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవ్వాలని సూచించారు. ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి వారి పొలాలను లోదుక్కులు చేపట్టాలని, తద్వారా భూమి నుంచి ఆశించే వేరుకుళ్లు తెగుళ్ల నుంచి పంటలు రక్షించుకోవచ్చునని, అంతేకాకుండా కలుపును కూడా సమర్ధవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. అదేవిధంగా ప్రత్తిలో వచ్చే ఎండు తెగులు, మిరపలో వేరుపురుగు, కందిలో కాయ ఈగ, మారుక మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను వివరించారు. ఖాళీగా ఉన్న భూములలో ఫారెస్ట్ జాతికి లేదా ఉద్యానవన పంటలను సాగు చేసువడం వల్ల భూతాపం తగ్గి, వర్షాలు సకాలంలో కురవటానికి దోహదపడతాయని తెలిపారు. వివిధ పథకాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏడీఏ బాలాజీనాయక్, ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి డి రమేష్, కంభం, అర్ధవీడు, పెద్దారవీడు, తిప్పాయపాలెం గ్రామ సెక్రెటరీలు, వీఏఏ మరియు వివిధ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

కడివేటి కస్తూరి, భర్త: కడివేటి శ్రీధర్ రెడ్డి అనే నేను మేదరమెట్ల నుండి కొరిశపాడు వెళ్లే ఆటో లో వస్తూవుండగా జారీపోయినవి. **డాక్యుమెంట్ నంబర్: 2000/1981., సర్వే నంబర్: 1722-3,** దొరికినచో ఈ దిగువ **సెల్ :నం: 9652442225 కి కాల్ చేయండి**

కడివేటి కస్తూరి,
డోర్ నెం 7-555 సీతా రామ నగర్ కాలనీ
కొరిసపాడు గ్రామం మరియు మండలం.
సెల్ :నం: 9652442225

ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టు
VIII అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
F.C.O.P.No. 77/2025

Between:
షేక్ షమీనా బేగం ...పిటీషనరు
Vs
NiL ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

పై తెలిపిన కోర్టు వారి ఎదుట, పై తెలిపిన పిటీషనరు, పై తెలిపిన నంబరు కేసు నందు, తన మైనరు కుమారుడు అయిన షేక్ యాసిన్, వయస్సు 12 సం॥ నకు గార్డియన్‌గా అపాయింట్ చేయమని మరియు అతని తండ్రి గారూన షేక్ రజ్జా బాషా **Hav (TA) bearing No: 15159405K** ఇండియన్ ఆర్మి జమ్మూలో పనిచేయుచూ చనిపోయినందున ఆర్టిలరీ రికార్డ్స్ నందు ఆయన వారసులుకు రావలసిన డిపార్ట్‌మెంటు వారి వద్ద వున్న **50%** ఫ్యామిలీ బెనిఫిట్స్ మరియు ఫామిలీ పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకొనుటకు గాను, పర్మిషను కోరుచూ దాఖలు చేసియున్నది. సదరు కేసుపై తెలిపిన కోర్టువారి ఎదుట **ది. 20-06-2025వ సం॥రం తేదికి** వాయిదా అయివున్నది. గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

ఇందు విషయమై యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలున్ననూ, పై తెలిపిన కోర్టు వారి ఎదుట **ది. 20-06-2025వ సం॥రం తేది ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మనవి చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మన్నం సుధీర్ కుమార్
ఒంగోలు పిటీషనర్ తరపు అడ్వకేట్,
ది.29-05-2025 ఒంగోలు

కోర్టు నోటీసు
మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు
IA 508/24 in
IA 132/21 in IA27/16 in OS 15/16
IA 509/24 in IA 133/21 in 27/16 in OS 15/16
IA 510/24 in OS 15/16

పందిళ్ళ గంగరాజు (ప్రాపంచిక జ్ఞానం లేనందున అతని తరుపున అతని భార్య) పందిళ్ళ రమణమ్మ .....పిటిషనర్/ వాది
వర్సెస్
కొణికి రాములు వగైరాలు ...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
R6) రావులపల్లి వేణు
S/o అయ్యన్న, వయసు 40 సం.
R7) రావులపల్లి రమణమ్మ
D/o అయ్యన్న, వయసు54 సం.
R9) రావులపల్లి లలిత
W/o ఆంజనయ్య,వయస్సు 40 సం.
R10) చమిడిబోయిన శ్రీదేవి
W/o రమేష్ , వయస్సు 43 సం.
కొణిజేడు గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై దావా OS No : 15/16, పై పిటిషన్లు IA 132/21,133/21 in IA 27/16 in OS 15/16 ల లో 4వ ప్రతివాది చనిపోయినందున ఆర్ 6 ఆర్7 ఆర్ 9 మరియు ఆర్ 10అయిన మిమ్మల్ని మరియు కొంతమందిని ఆయన వారసులుగా చేర్చమని పిటిషన్లు దాఖలు చేసియున్నారు సదరు పిటిషన్లు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం తేదీ:16-06-2025కి వాయిదా అయిఉన్నది కావున మీకు ఏమైనా సదరు పిటిషన్లు అభ్యంతరములు ఉన్న యెడల ఆరోజున ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేని యెడల సదరు పిటిషన్లు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

ఒంగోలు
తేది : 28-05-2025

గుడ్లదొన చంద్రశేఖర్
పిటిషనరు /వాది తరపు న్యాయవాది
ఒంగోలు

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు సీనియర్ రీజనల్ మేనేజర్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్, నెల్లూరు వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, డోర్ నెం.4-104, అంబేద్కర్ నగర్, గుమ్మళంపాడు గ్రామానికి చెందిన గొర్రెముచ్చు వెంకటేశ్వర్లు గారి కుమారుడు చేజర్లయ్య గారి నుండి పెట్రోలు బంకు వ్యాపార నిమిత్తం క్రింది షెడ్యూలు భూమి నా కక్షిదారుడు లీజుకు తీసుకొనుటకు అంగీకరించి నాడు. సదరు విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు వున్నచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 10 రోజుల లోగా మా కక్షిదారునకు గాని లేదా నాకు గాని వ్రాతపూర్వకముగా అభ్యంతరములు తెలియజేయగలరు. లేనియెడల ఎలాంటి అభ్యంతర ములు లేవని భావించగలము.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చలివేంద్రం గ్రామము, వెంకటాచలం గ్రామపంచాయితీ స. నెంబర్ 147/1B.ల లో య.0-40 సెంట్ల భూమి

ఇట్లు
పి.యస్.వి.సత్యనారాయణ రెడ్డి,
అడ్వకేట్
జిల్లా కోర్టు ఎదురు, ఫస్ట్ ఫ్లోర్,
గోల్డెన్ టవర్స్, ఒంగోలు. ప్రకాశం జిల్లా,
సెల్ - 9390411081, 7993932981.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 2115/2024
IN
O.S.No: 43/2021

Between :
తన్నీరు సుబ్బారావు .... పిటిషనర్/ వాది
Vs
తన్నీరు నాగేశ్వరరావు మరియు ఇతరులు
....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు 1 to 5/
సప్లమెంటల్ ప్రతివాదులు 6 to 12

To
1) తన్నీరు నాగలక్ష్మి భర్త లేటు కోటేశ్వరరావు వురప్ బుల్లోడు (6వ రెస్పాంటెంట్)
2) తన్నీరు గణేష్ తండ్రి లేటు కోటేశ్వరరావు వురప్ బుల్లోడు (7వ రెస్పాండెంట్)
3) తన్నీరు గంగాభవాని భర్త లేటు మారుతి (8వ రెస్పాండెంట్)
4) తన్నీరు మణికంఠ తండ్రి లేటు మారుతి (9వ రెస్పాండెంట్)
5) తన్నీరు సింధు D/o లేటు మారుతి (10వ రెస్పాండెంట్)
6) తన్నీరు నందిని D/o లేటు మారుతి (11వ రెస్పాండెంట్)

రెస్పాండెంట్లు 6 to 11 R/o పంగులూరు గ్రామం, మరియు పోస్ట్ మరియు జె. పంగులూరు మండలం, బాపట్ల జిల్లా అద్దంకి డి.ఎం.సి.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో రెండవ ప్రతివాదిగా చూపబడిన తన్నీరు కోటేశ్వరరావు వురప్ బుల్లోడు దావా పెండింగులో ఉండగా చనిపోయినందున అతని భార్య/ కుమారులు/ కుమార్తెలు వారసులైన మిమ్ములను I.A No: 2115/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4సిపిసి ప్రకారం చనిపోయిన రెండవ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటిషను లో 6 to 11 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 23-07-2025 వ తేది ఉదయం 10.30ని.లకు వాయిదా వేసి యున్నందున పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి **ఇట్లు**
తేది 30-05-2025 **పంచాగ్నుల రమేష్**
వాది తరఫు అడ్వకేట్ / అద్దంకి బాపట్ల జిల్లా.
సెల్ నెంబరు 99487 88290

కౌలు రైతులను గుర్తించాలి : తహశీల్దారు

ప్రజాశక్తి-శింగరాయకొండ

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు కౌలుదారు కార్డుల జారీపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు టి. రవి మాట్లాడుతూ కౌలుదారు చట్టంలోని విధి విధానాల ప్రకారం గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సంబంధిత గ్రామాల్లో సొంత భూమిలేని కౌలు రైతులను గుర్తించి వారి వివరాలను గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాస్తవ కౌలు రైతులను గుర్తించి వారికి మాత్రమే కౌలు రైతు గుర్తింపు కార్డులను జారీ చేయాలన్నారు. భవిష్యత్తులో సాగు దారు హక్కు పత్రం(సిసిఆర్ సి) ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలైన పంటల నమోదు, అన్నదాత సుఖీభవ, విత్తనాల పంపిణీ, సూక్ష్మ పోషకాల పంపిణీ లాంటివి వర్తింపజేస్తారని తెలిపారు. గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ, ఉద్యాన సహాయకులు గ్రామాల్లో సాగుదారు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమాల, సమావేశాలు నిర్వహించి వాస్తవ సాగుదారులను గుర్తిగంచి సాగుదారు హక్కు పత్రం జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌పురంలో మాట్లాడుతున్న తహశీల్దారు వెంకటేశ్వర్లు

సిఎస్.పురం : కౌలుకు భూమి తీసుకొని పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా గ్రామ రెవెన్యూ అధికారి వద్ద కౌలు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు పి. వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పంట సాగుదారు హక్కు పత్రం (కౌలు కార్డులు)పై గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఈ ఏడాది చంద్రశేఖరపురం మండలానికి 1,012 మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇచ్చేలా ప్రభుత్వం టార్గెట్ ఇచ్చినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకొని సాగు చేసే రైతులు కౌలు కార్డు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంట రుణాలు, పంటల బీమా, అన్నదాత సుఖీభవ, వ్యవసాయశాఖ నుంచి వచ్చే రాయితీలు, రాయితీలు, ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం పొందేందుకు తప్పనిసరిగా కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.పద్మనాభం, వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ : భూములు కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్న రైతులు కౌలుదారు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కౌలు రైతులకు కౌలు రైతు పత్రాల మంజూరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకలు

ఎన్‌టిఆర్ అభిమాని మృతి

ప్రజాశక్తి- మద్దిపాడు

ఎన్‌టిఆర్ అభిమాని, టిడిపి సీనియర్ కార్యకర్త యాదల జీవరత్నం (80) శుక్రవారం మృతిచెందాడు. ఆయన మృతదేహంపై టిడిపి గ్రామ అధ్యక్షుడు నైనాల భావన్నాయణ, యూనిట్ ఇన్‌ఛార్జి దొప్పా శేషయ్య టిడిపి జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో సురేష్, ఎడ్లూరి ఆంజనేయులు, వేణు, గంగోలు శ్రీను, తలతోటి అశోక్, ఐజాక్, గంగవరపు జోసఫ్, ఊదరగుడి బాబు తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి

విజయమ్మకు నివాళి

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని ఇమ్మడిచెరువు గ్రామానికి చెందిన వైసిపి అభిమాని జుటికే ఆరోన్ సతీమణి విజయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతి రెడ్డి విజయమ్మ మృతహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పోల్లా సుబ్రహ్మణ్యం, వైసిపి మండలం కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి, యెలిక నారాయణ, ఎర్రిబోయినా నాగూర్, వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు గంజి రవీంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

మంత్రి స్వామి చొరవతో..

ఆధార్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన చిన్నారులకు జనన ధ్రువీకరణ పత్రాలు లేవు. దీంతో ఆధార్ నమోదు కోసం ఇబ్బందులు తప్పడం లేదు. ఆధార్ కార్డులు లేక పాఠశాలలు, రేషన్ కార్డులలో నమోదుకు కూడా ఇబ్బందిగా మారింది. ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు అవగాహన లేమి కారణంగా బిడ్డ పుట్టిన వెంటనే జనన ధ్రువీకరణ ధ్రువీకరణ పత్రాలు పొందలేదు. దీంతో ఆధార్ నమోదుకు సమస్యకు మారింది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రధానోపాధ్యాయుడు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య , టిడిపి నాయకులు వేల్పుల వెంకటరావు, నర్రా రాంబాబు తదితరులు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దష్టికి సమస్యను

మంత్రితో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

తీసుకెళ్లారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శుక్రవారం వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన మంత్రి డాక్టర్ స్వామి తహశీల్దారు టి.రవి, ఆర్‌డిఒ లక్ష్మి ప్రసన్నతో మాట్లాడి జనన ధ్రువీకరణ పత్రాల మంజూరునకు మార్గం సుగమం చేశారు.

ఉపాధ్యాయుల ప్రచారం

ప్రజాశక్తి- కనిగిరి

మండల పరిధిలోని ఏరువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పిల్లంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలంటూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి ఫలితాలలో సాధించిన ఉత్తీర్ణత శాతం గురించి వివరించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. తమ విద్యార్థులు మండల స్థాయిలో 586, 584 మార్కులతో ఫస్ట్ ,సెకండ్ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లోని సౌకర్యాలను గురించి వివరించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సర్పంచి దమ్ము వెంకటయ్య పాల్గొన్నారు.

వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలి : మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

పాఠశాలలు ప్రారంభించే నాటికి జిల్లాలోని ఎస్‌సి సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులతో మంత్రి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించే నాటికి జిల్లాలోని ఎస్‌సి సంక్షేమ వసతి గహాల మరమ్మతు పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

రాజీ పడొద్దన్నారు. ఒంగోలు,యర్రగొండపాలెంలో నూతన వసతి గహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రూ.143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

బంగారు ఆభరణాలు చోరీ

ప్రజాశక్తి-వెలిగండ్ల

గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంటిలోని బీరువాలో దాచిన 11 తులాల బంగారు ఆభరణాలను అపహరించారు. ఈ ఘటన మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కామిరెడ్డి సుబ్బారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ఉపాధి పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సరికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. అనుమానంతో లోనికి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువా కూడా పగులగొట్టి ఉంది. అందులో దాచిన బంగారపు ఆభరణాలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ కృష్ణ పావని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఒంగోలు నుంచి క్లూస్ టీంను పిలిపించి ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి- కనిగిరి

ఇటీవల కత్తి దాడిలో గాయపడి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీకి చెందిన షేక్ మౌలాలిని సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు, నాయకులు ఎస్‌కె.బషీరా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కాశిరెడ్డి బుధవారం బైకుపై వెళ్తుండగా అదే సమయంలో అభిలాష అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. దీంతో గాయపడిన కాశిరెడ్డిని ప్రభుత్వ వైద్యశాలలో చేరినట్లు తెలిపారు. ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న ఇంతవరకూ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడం దురదష్టకరమన్నారు. మౌలాలి పై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడు అభిలాష్ పై హత్యా నేరం కేసు నమోదు చేసి వెంటనే అదుపులోకి తీసుకొని తగిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోరారు. నిందితుడిని అరెస్టు చేయక పోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

అవార్డు అందుకుంటున్న సర్పంచి ఖాదర్బిబుజ్జి

పంచాయతీలకు అవార్డులు

ప్రజాశక్తి- సిఎస్పురం రూరల్

మండల పరిధిలోని కోవిలంపాడు, ఆరివేముల పంచాయతీలను టిబి ముక్తా భారత్ అభియాన్ అవార్డుకు ఎంపిక చేశారు. ఇటీవల జిల్లా వైద్యాధికారులు నిర్వహించిన టిబి సర్వేలో కోవిలంపాడు, అరివేముల పంచాయతీలలో ఎలాంటి టిబి కేసులు లేవని నిర్ధారించారు. దీంతో ఈ పంచాయతీలను టిబి రహిత గ్రామ పంచాయతీలుగా గుర్తించి టిబి ముక్త భారత్ అభియాన్ అవార్డుకు ఎంపిక చేశారు. శుక్రవారం ఒంగోలులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కోవిలంపాడు సర్పంచి షేక్ ఖాదర్బి బుజ్జి, అరివేముల సర్పంచి సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ కుమారుడు ప్రకాష్ రెడ్డి జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా సిల్వర్ అవార్డులను అందుకున్నారు.

పాఠశాల్లో సీసీ రహదారి నిర్మాణ పనులు

దాతలతో సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో దామర్ల శివరామకృష్ణ, రామ సీతమ్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సిసి రహదారి నిర్మాణం చేపట్టారు. పాఠశాల్లో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాఠశాల ప్రధాన గేటు నుండి ఉపాధ్యాయులు వేచి ఉండు గది వరకు 70 మీటర్ల పొడవున రూ.3లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ట్రస్ట్ చైర్మన్ శివ శంకర శ్రీనివాస్ తెలిపారు. గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల కోరిక మేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, ప్రతిభ గలిగిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు తోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తిచేసి పాఠశాల ప్రారంభ సమయానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేని విధంగా చేస్తామని అన్నారు. ఈ మేరకు ట్రస్ట్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ గెలుచుకున్న వెల్లటూరు టీం

క్రీడాకారులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో కొల్లూరు ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రైజ్ మనీ, షీల్డును శాసనసభ్యులు నక్క ఆనందబాబు తరపున ఎంపిడిఒ ఎన్ నరసింహారావు, పంచాయతీ ఈఒ మల్లికార్జునరావు, తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ చేతుల మీదగా షీల్డ్, ప్రైజ్ మనీని అందజేశారు. ప్రథమ బహుమతి అందుకున్న వెల్లటూరు టీంకు రూ.50 వేలు, వెల్లటూరు టీంకు 2వ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి దోనేపూడి టీంకు రూ.20వేలు అందించారు. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ వెల్లటూరు టీం సభ్యులు పవన్‌కు ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ టోర్నమెంట్ అభిమానులు, జెడ్‌పి హై స్కూల్ ఫిసికల్ డైరెక్టర్ పెదపూడి నాగేశ్వరావు పాల్గొన్నారు.

వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షునిగా వెంకట్రావు

ప్రజాశక్తి - పర్చూరు

దాసరి వెంకట్రావు

వైసిపి నియోజకవర్గ ప్రచార కమిటీ నూతన అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందులకు మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి మేరుగ నాగార్జునకు, వైసిపీ ఇంచార్జి గాదె మధుసూధనరెడ్డి, తమ పెద్దాయన, మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డికి మండలంలోని ఏదుబాదుకు చెందిన దాసరి వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వరిస్తానని తెలిపారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

బాపట్లలో సిఐటియు పతాకావిష్కరణ

సిఐటియు జెండా ఆవిష్కరిస్తున్న ఎన్ బాబురావు

ప్రజాశక్తి - బాపట్ల

సిఐటియు ఆవిర్భవ దినోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ ఆటో పాయింట్ వద్ద సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ నాయకులు కె శరత్ మాట్లాడుతూ సిఐటియు కార్మిక, కర్షకులను సంఘటితపరిచి ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల్లో యూనియన్లు ఏర్పాటు చేసి కార్మికుల హక్కులు కాపాడేదిశగా దేశంలోనే ముందుందన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరం అయ్యే వరకు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికు చట్టాలను మార్చేందుకే లేబర్ కోడ్స్ తెచ్చిందని, దీనిని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఓ లక్ష్మణరావు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుచ్చిరాజు, బ్రహ్మం, సిఐటియు నాయకులు కర్రి శ్రీనివాస్, దుర్గారావు, అంజి, వలి, నాగబాబు, చరణ్, హరిబాబు పాల్గొన్నారు.

వేమూరు : సిఐటియు ఆవిర్భావం జరిగి నేటికి 55ఏళ్లు అయినట్లు సిఐటియు మండల కార్యదర్శి బి అగస్టీన్ అన్నారు. స్థానిక గేట్ సెంటర్లో సిఐటియు జెండా యూనియన్ నాయకులు వేమూరు విజయరాజు ఆవిష్కరించారు. 1970 మే 30, 31 తేదీల్లో కలకత్తా మహాసభలో సిఐటియు ఏర్పడిందని అన్నారు. అప్పటి నుండి ఉద్యోగ, కార్మిక సమస్యలపై నిరంతరం రాజీ లేని పోరాటాలు చేసిన చరిత్ర సిఐటియుకు ఉందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలకు నేడు కేంద్రం ప్రభుత్వం వల్ల ప్రమాదం ఏర్పడిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్లకు నిరసనగా జులై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రక సమ్మెలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వేమూరి యోహాను, రాజేష్ పాల్గొన్నారు.

చీరాల : కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కుట్ర పూరిత ధోరణితో వ్యవహరిస్తూ యజమాన్యానికి కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు ప్రణాళిక చేసిందని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్మికులందరూ ఎన్నో పోరాటాలు, త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలు తీసుకువచ్చి కార్మికుల గొంతు నొక్కే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేసిందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ చట్టాలను తిప్పి కొట్టాలన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు, వేతనాల పెంపుదపు, ఉద్యోగ భద్రత ఇవన్నీ లేబర్ కోడ్స్ చట్టం అమలైతే రద్దు జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యాల స్వలాభం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జులై 9న చేపట్టిన సమ్మెను కార్మికులు ఐక్యంగా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రాంతి, సాగరు, యేసు రత్నం, సింగయ్య, సురేష్, ఐవి ప్రసాద్ పాల్గొన్నారు.

రేపల్లె : దేశ వ్యాప్తంగా కార్మికవర్గ సమస్యలుపై ఐక్య పోరాటాలుకి కార్మికులు సిద్ధం కావాలాని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ కోరారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జండాను సిఐటియు నాయకులు యు రామకృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు. ఆనతరం సిహెచ్ మణిలాల్ మట్లాడుతూ 1970 మే 30న కలకత్తాలో సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. 55ఏళ్లుగా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిజాయితీగా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకురావటం, కార్మిక హక్కులు హరిచటం, ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, డిఫెన్స్, విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రభుత్వ బ్యాంక్సను కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని అనుకున్నప్పుడు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సిఐటియు నిరంతరం ఆందోళనలు చేస్తుందని అన్నారు. ఇప్పటివరకు కార్మికుల పక్షాన దేశవ్యాప్తంగా జరిగిన 26 సమ్మెలో సిఐటియు అగ్రభాగాన ఉండి నిర్వహించిందని అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లను అన్యాయానికి గురి చేస్తుందని అన్నారు. కనిస వేతనాలు అమలు చేయటం లేదని అన్నారు. పెన్షన్, బోనస్ సౌకర్యం లేకుండా చేశారని అన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న 29చట్టాలు రద్దుచేసి కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ అమలు చేయవద్దని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సిఐటియు భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో, ముఠా, మున్సిపల్, రైస్ మిల్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ నాయకులు యు రామకృష్ణ ప్రసాద్, కె ఆశ్విరాధం, కెవి లక్ష్మణరావు, వై వాసు, పి విజయ్, చిట్టిబాబు, డి బాబురావు పాల్గొన్నారు.

అద్దంకి : కార్మిక వర్గ సమస్యల పరిష్కారంలో సిఐటియు నిరంతరం పోరాడుతూనే ఉంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజూందర్ అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో సిఐటియు 55వ వార్షికోత్సవం సందర్భంగా సిఐటీయు జెండా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంధ్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చడానికి వ్యతిరేకంగా ఉధ్యమించాలని అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారంలోనూ దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు 42 రోజులు సమ్మె దిగ్విజయంగా నడపటంలో సీఐటీయు ముందున్నదని అన్నారు. ఆ సంఘటన కార్మికుల సమస్యల పరిష్కారం లోనూ నిరంతరం సిఐటియు అండగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్‌లకు అనుగుణంగా లేబర్ కోడ్‌లను తీసుక రానున్నదని వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు అద్దంకి కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, ఫ్రూట్ వెండర్స్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, ఫ్రెండ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భాష గణేష్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు పి ఆదాము, కరీము పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరిస్తున్న అగస్టిన్

సిఐటియు జెండా రేపల్లెలో ఆవిష్కరిస్తున్న దృశ్యం

అద్దంకిలో సిఐటియు జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

స్వచ్ఛాంధ్రపై అవగాహనతో పనిచేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మాట్లాడుతున్న డిడిఓ పద్మావతి

ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై సభలు నిర్వహించాలని డిఎల్‌పిఒ పద్మావతి సూచించారు. శుక్రవారం ఆమె భట్టిప్రోలులో పర్యటించారు. గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపల్లె డివిజన్ పరిధిలోని సచివాలయాల్లో ప్రభుత్వ లక్ష్యాలు నూరు శాతం సమర్ధవంతంగా నిర్వహించే విధంగా చూడాలని అన్నారు. మూడు నెలల బిడ్డ నుండి ఆరేళ్ల పిల్లలు అందరికీ ఆధార్ నమోదు చేసే విధంగా చూడాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తడి, పొడి, హానీకరమైన చెత్త వేరు వేరుగా సేకరించే విధంగా మూడు రకాల బుట్టలను ఏర్పాటు చేయాలని చెప్పారు. చెత్తనుండి సంపద సృష్టించే విధంగా పనిచేయాలని చెప్పారు. పౌర సేవలు సకాలంలో పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పి4 సర్వేలో బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను గుర్తించి అనుసందానం చేయడం ద్వారా పేదలకు సహాయం అందేలా చూడాలని చెప్పారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందే విధంగా గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చెప్పారు. మనమిత్ర వాట్సాప్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే విధంగా ప్రభుత్వం తీసుకొస్తున్న వాట్సాప్ గవర్నెనెన్స్ వినియోగించుకోవాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యవంతమైన ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని కోరారు.

పశు దాణా పంపిణీలో పాల్గొన్న మైనేని మురళీకృష్ణ

పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక ప్రభుత్వ పశువుల ఆసుపత్రి నందు 50శాతం సబ్సిడీపై రైతులకు 20టన్నుల సమీకృత పశువుల దాణాను పశువుల వైద్యులు డాక్టర్ బట్టు యశ్వంత్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకే పశువుల షెడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్య సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్కూల్ అసిస్టెంట్ నుంచి గ్రేడ్-2 హెడ్మాస్టర్‌గా ప్రమోషన్ పొందిన వారికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ శనివారం నాడు ఉత్త ర్వులు అందజేశారు. శుక్రవారం రాత్రి ఈ ప్రక్రియకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 83 పోస్టులకు 249 మంది స్కూల్ అసిస్టెంట్‌లు కౌన్సిలింగ్ కు హాజరు కాగా అన్ విల్లింగ్ ఇచ్చిన వారిని మినహాయించి 83 మందికి రాత్రి పొద్దు పోయిన అనంతరం పోస్టింగ్స్ ఇచ్చి ఒకరిద్దరికీ అర్డర్స్ కూడా ఇచ్చారు. మిగిలిన వారికి ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. బదిలీ పొందిన ప్రధానోపాధ్యాయులు 31 మే సాయంత్రం వారి పాఠశాల నుండి రిలీవ్ అయి, ప్రస్తుతం పోస్టు లభించిన పాఠశాలలో జూన్ 1న జాయిన్ కావాలన్నారు. మే 31 ప్రధానోపాధ్యాయులుగా రిటైర్ అవుతూ బదిలీ పొందిన ప్రధానోపాధ్యాయులు మే 31న కొత్త పాఠశాలలో జాయిన్ అయ్యి రిటైర్ అవ్వవలసి ఉంటుందని తెలిపారు. కాగా స్కూల్ అసిస్టెంట్ నుంచి హెడ్మాస్టర్ గా ప్రమోషన్ పొందిన వారి వివరాలను డీఈవో వెల్లడించారు. మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్స్ 25 మంది, ఇంగ్లీషు ఐదుగురు, సోషల్ 17 మంది, ఫిజిక్స్ ఏడుగురు బైలాజికల్ సైన్స్ 17 మంది హిందీ 9 మంది తెలుగు ఒకరు, ప్రైమరీ స్కూల్ ఇద్దరు, ప్రమోషన్ పొందినట్లు తెలిపారు.

ఉత్తర్వులు అందజేస్తున్న డిఇఒ కిరణ్‌కుమార్

నేడు సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

జిల్లాలో 68 పిఎస్ హెచ్ఎం (ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్) ప్రమోషన్ కోసం శనివారం నాడు ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని డిఆర్ఆర్ఎం స్కూల్ నందు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని జిల్లా పరిషత్ మండల పరిషత్ మునిసిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ కింద పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ నుండి పిఎస్ హెచ్ఎం ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ప్రమోషన్ కు సంబంధించిన సీనియారిటీ జాబితాలను వెబ్ సైట్‌లో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున సీనియారిటీ జాబితా రూపొందించామని అని పేర్కొన్నారు. జాబితాలో ఉన్న ఎస్ జిటి లు శనివారం నాడు సర్వీస్ పుస్తకం(ఎస్ ఆర్) మరియు విద్యార్హత సర్టిఫికేట్‌లతో సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని పేర్కొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు సమిష్టి కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనలో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో అదే బాధ్యత స్వచ్ఛందసంస్థలకు ఉందని, ఒకరికొకరు సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తేనే హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో గుంటూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థలో భాగస్వామ్యంతో పనిచేస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్లకు ప్రోగ్రాం మేనేజర్లు, ఎంఈఏలకు ఒంగోలు, కర్నూలురోడ్డులోని వికెబి రెస్టారెంట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ డాక్టర్ నీలకంఠరెడ్డిని కలిసి హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలన వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలను చైతన్యపరిచే విధంగా అవగాహన కార్యక్రమాల ద్వారా క్షేత్రస్థాయిలో పని చేసిన వివరాల నివేదికను ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ సాగర్‌కు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడనాడి.. వారి పట్ల ప్రేమ కలిగి ఉండాలని, వారు మానసిక ధైర్యం కోల్పోకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ జాయింట్ డైరెక్టర్ (ఎస్.టి.ఐ) డాక్టర్ టి. మంజుల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె.నీలకంఠరెడ్డి, ప్రపంచ ఆరోగ్య సంస్థ టెక్నికల్ ఆఫీసర్ ఏ.సుకుమార్, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అకౌంట్స్ జాయిన్ డైరెక్టర్ కె.భాగ్యలక్ష్మి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, ప్రోగ్రాం మేనేజర్ డిసి హెచ్ కోటేశ్వరావు, ఎంఈఏ టి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

1849 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రీజియన్ పరిధిలో శుక్రవారం నాడు 6207 బేళ్లు వేలానికి రాగా 4358 బేళ్లు అమ్ముడుపోయాయి. వివిధ కారణాలు చూపి 1849 బేళ్లను (30 శాతం) తిరస్కరించారు. బ్లాక్ సాయిల్ పరిధిలోని ఒంగోలు 1, 2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లో 4101 బేళ్లు ఆక్షన్ కు తేగా 3077 బేళ్లు కొనుగోలు చేశారు. ఇక్కడ గరిష్టంగా 1054 బేళ్లు తిరస్కరించారు. కిలో రూ కనిష్ఠ ధర రూ.200, గరిష్ట ధర రూ.280 పలికింది. సగటున కిలో రూన.247.35 పలికింది. కాగా లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కనిగిరి, కందుకూరు 1, 2 కలిగిరి, డిసి పల్లి కేంద్రాల్లో 2106 బేళ్లు ఆక్షన్‌కు తేగా 1281 బేళ్లు కొనుగోలు జరగ్గా, 825 బేళ్లు తిరస్కరించారు. ఇక్కడ కిలో కనిష్ఠ ధర రూ.200 కాగా, గరిష్ట ధర రూ 280 పలికింది. సగటున కిలో రూ 238.80 పలికింది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే.. కఠినచర్యలు తీసుకుంటామని ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ రజియాసుల్తానా హెచ్చరించారు. ఇటీవల ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య నేపథ్యంలో మండలంలోని అమ్మనబ్రోలులో శాంతిభద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా రెండు గ్రూపుల వారితో ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్‌బాబు, నాగులుప్పలపాడు ఎస్ఐ షేక్ రజియా సుల్తానా సమావేశం నిర్వహించారు. రెండు గ్రూపుల వారినీ బైండోవర్ చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఘటనకు కారకులైన వారికి ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు, ఎస్ఐ రజియాసుల్తాన్ గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చారు. రెండు కంటే ఎక్కువ నేరాల్లో పాల్గొన్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ శ్రీకాంత్‌బాబు

బెయిల్ పిటిషన్ కొట్టివేత

ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో ముద్దాయిలుగా పేర్కొనబడిన వీరగంధం దేవేంద్ర చౌదరి, మార్టూరు కిరణ్ కుమార్ గురువారం బెయిల్ కోసం ఒంగోలు కోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ కొట్టేశారు.

కుక్కపిల్లలను అప్పగిస్తున్న దృశ్యం

యానిమల్ ఫౌండేషన్‌కు కుక్కపిల్లల అప్పగింత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు రైల్వేస్టేషన్లో ఆర్పీఎఫ్ సిఐ సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ చైర్మన్ తాడిపర్తి దివ్యకు నాలుగు చిన్న కుక్కపిల్లలను పోషణ నిమిత్తం శుక్రవారం నాడు అప్పగించారు బెంగళూరు నుంచి విజయవాడ వైపు వెళుతున్న రైలులో 30 రోజులు వయసు ఉన్న చిన్న కుక్కపిల్లలు నాలుగింటిని గుర్తుతెలియని వ్యక్తులు రైల్లో వదిలేశారు. రేణిగుంట దగ్గరకు రైలు వచ్చినప్పుడు రైలు గార్డు గమనించి కుక్కపిల్లలు ఎవరివి అని విచారించగా.. ఎవరూ సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఒంగోలు రైల్వేస్టేషన్‌లో నాలుగు కుక్కపిల్లలను రైల్వే ఆర్పీఎఫ్ పోలీసులకు అప్పగించారు. వారు సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ వారికి వాటిని అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ తాటిపర్తి దివ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కార్మికుల హక్కుల కోసం సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం నాడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని సిఐటియు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ సాగే ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.కల్పన, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి మహేష్, సిఐటియు ఆఫీస్ ఇన్‌ఛార్జి పోకల ప్రసాద్, పోకల కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు మున్నాభాషా, సిఐటియు నగర నాయకులు తంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరణ

సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల పని ప్రదేశాల్లో శుక్రవారం సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందన్నారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ కార్మిక, కర్షిక సమస్యలపై జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, నాయకులు కె.శ్రీనివాసరావు యూనియన్ నాయకులు సిహెచ్ అక్కేశ్వరరావు, ఎం.సింహాద్రి, వై.రవికుమార్, ఎం.బాబు, కె.శ్రీదేవి, కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధరల విషయంలో తేడా రానీయొద్దు..

- సినిమా టిక్కెట్లు, తినుబండారాలు నిర్ణయించిన ధరలకే విక్రయించాలి..
- ఒంగోలు, సంతనూతలపాడులో ఆర్డీవో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ధరల విషయంలో తేడాలు రానీయొద్దని, సినిమా టిక్కెట్లు, తినుబండారాలను నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆర్డీవో లక్ష్మీప్రసన్న థియేటర్ల యాజమాన్యాలను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని పలు థియేటర్లు, పెట్రోల్‌బంకులు, గ్యాస్ గోడౌన్లు, సివిల్ సప్లయి గోడౌన్లలో ఒంగోలు తహశీల్దార్ మధుసూదనరావుతో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తొలుత గోరంట్ల సినిమా థియేటర్‌లో వసతులను పరిశీలించారు. తినుబండారాల నాణ్యతను, ధరల పట్టికను పరిశీలించి.. యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ప్రేక్షకులకు అన్ని రకాల వసతులనూ కల్పించాలన్నారు. థియేటర్ల యజమానులు నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు. కోణిజేడు బ్రదర్స్ పెట్రోల్ బంక్‌లో రికార్డులు పరిశీలించారు. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫైర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు, నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఆదేశించారు. పెట్రోల్‌బంకులో నిబంధనల ప్రకారం తాగునీరు, టాయ్‌లెట్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సివిల్ సప్లయి గోడౌన్, గ్యాస్ గోడౌన్లలో కూడా తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం సంతనూతలపాడులో రైస్‌మిల్లును కూడా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు తహశీల్దార్ మధుసూదనరావు, సంతనూతలపాడు తహశీల్దార్ ఆదిలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్‌బంకులో తనిఖీ చేస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

థియేటర్‌లో తనిఖీలు చేస్తున్న ఆర్డీవో

వేసవి శిక్షణలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలు

లింగ వివక్ష రూపుమాపాలి

ప్రజాశక్తి - వేటపాలెం

సమాజంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన లింగ వివక్ష, అసమానతలు రూపు మాపాలని అంగన్‌వాడీ కార్యకర్త కె లక్ష్మీ కోరారు. మండలంలోని దేశాయిపేట సెక్టార్ పరిధిలోని బుర్రయ్య కాలనీ, అమోదగిరిపట్నం అంగన్‌వాడీ కేంద్రాల్లో కిషోర వికాసం, వేసవి శిక్షణ నిర్వహించారు. ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపుపై విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ పి మాధవి కిషోర బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల్లో అనేక ప్రాంతాల్లో సరైన అవగాహన లేక లింగ వివక్ష, అసమానతలు ఉన్నాయని అన్నారు. వీటిని పారద్రోలాల్సిన అవసరం యువతరం పైనే ఉందని సూచించారు. నేటి పొదుపే రేపటికి మదుపుని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా టి నిర్మల పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేయండి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమకు ఫోన్ చేయాలని విద్యుత్ ఎఇ రాంబాబు తెలిపారు. కారంచేడు, కుంకలమర్రు, తిమ్మీదపాడు గ్రామాల ప్రజలు 94906 15430 నెంబర్‌కు, స్వర్ణ, కొడవలివారిపాలెం, స్వర్ణపాలెం, రంగప్ప నాయుడు వారిపాలెం, నందిగుంట పాలెం, కేశవరప్పాడు, జరుబుల వారిపాలెం గ్రామాల ప్రజలు 94906 15431 నెంబరుకు ఫోన్ చేసి సమస్య పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. దగ్గుబాడు, నాయుడు వారిపాలెం, పోతున్నవారిపాలెం, ఇడుపులపాడు గ్రామాల జ్రలు విద్యుత్ సమస్యలపై 94905 98718 నెంబర్‌కు, ఆదిపూడి, యర్రం వారిపాలెం గ్రామాల ప్రజలు 94906 15424 నెంబరుకు ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యలు చెప్పుకుని పరిష్కారం చేసుకోవాలని తెలిపారు.

శ్రీనివాసరావును సన్మానిస్తున్న నాయకులు

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

ప్రజాశక్తి - వేటపాలెం

వైద్య ఆరోగ్య శాఖలో 35 ఏళ్ల పాటు వివిధ హెూదాలలో పనిచేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంటుగా ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న చిరుమామిళ్ల శ్రీనివాసరావును ఉద్యోగ సంఘాల నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో విధులు నిర్వహించి తోటి సిబ్బందికి శ్రీనివాసరావు ఆదర్శంగా నిలిచారని ఉద్యోగ సంఘాల నాయకులు, ఎపి ఎన్జీఓ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్, చీరాల తాలూకా అధ్యక్షులు సిహెచ్ శేషుబాబు కొనియాడారు. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. ఉద్యోగులు ఆదర్శంగా పనిచేయాలని కోరారు. శ్రీనివాసరావు శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వై స్వాతి కిరణ్, సాయి వైష్ణవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని శ్రీనివాసరావుతో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు.

4న వైసిపి ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినోత్సవం'

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగర్జున

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదికాలం పనితీరుకు నిరసనగా జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున అన్నారు. గుళ్లపల్లిలోని డాక్టర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేయగలిగిన హామీలతో ఎన్నికలకు వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అధికార కూటమీ ప్రభుత్వం అమలు కాని వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారానికి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ హామీల అమలులో చిత్తశుద్ధి లేకుండా స్వ లాభంతో కూడిన పనులు మాత్రమే చేస్తున్నారని అన్నారు. మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో తాము చేసిన వాగ్దానాలన్నీ వెంట వెంటనే అమలు చేయగా నేటి ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలి ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం మాత్రమే అయినప్పటికీ ఇంత వ్యతిరేకత గతంలో ఎప్పుడు రాలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ఎన్నిక అవుతాడని డాక్టర్ గణేష్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించని, హామీల అమలు పరచడంలో విఫలమైన అధికార కూటమి ప్రభుత్వానికి నిరసనగా నిర్వహిస్తున్న వెన్నుపోటు దినోత్సవానికి జూన్ 4న కార్యకర్తలు, ప్రజలు, రైతులు కదిలి రావాలని కోరారు. సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి, లుక్కా బాపనయ్య, నిజాంపట్నం కోటేశ్వరరావు, నగరం మండల కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, రేపల్లె పట్టణ కననర్ కరేటి మధుసూదనరావు, నిజాంపట్నం మండల కన్వీనర్ రాంబాబు, ఉల్లంగుంట శ్రీరామ్మూర్తి, కాశీ ప్రభాకరరావు పాల్గొన్నారు.

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిందేమీ లేదని వైసిపి జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున, కరణం వెంకటేష్ మాట్లాడుతూ లోకేష్ భజన చేసేందుకే తెలుగుదేశం మహానాడు నిర్వహించిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక్క హామీ కూడా అమలు చెయ్యకుండా వెన్నుపోటు పొడిచారని అన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేదిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వైసిపి పిలుపు మేరకు వెన్నుపోటు కార్యక్రమం జూన్ 4న తహశీల్దారు, జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రజలను వంచించడం మాని ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొనిగల జై సన్ బాబు, చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్, వాసిమల్ల వాసు, ఆసాది అంకాలరెడ్డి, కావూరి రమణారెడ్డి, సాదు రాఘవ, యాతం మేరిబాబు, చిన్ని లీల, బొడ్డు సుబ్బారావు, షేక్ కబీర్, పిన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, బుర్ల సాంబశివరావు, కోడూరి ప్రసాదరెడ్డి, కాసాని రాము, తేళ్ల రాంబాబు, ఎన్ రాజకుమార్, కంప అరుణ్ పాల్గొన్నారు.

వేమూరు : జూన్ 4న జరిగే వెన్నుపోటు దినోత్సవంను విజయవంతం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి మెరుగు నాగార్జున కోరారు. చుండూరు మండలం మోదుకూరు గ్రామంలోని ఎంఎస్ రెడ్డి జూనియర్ కళాశాలలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాగార్జునకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి చుండూరు అధ్యక్షులు అన్నపరెడ్డి రఘురామిరెడ్డి, భట్టిప్రోలు అధ్యక్షులు పడమటి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు సిరాజుద్దీన్, మాచర్ల తులసి రంగారావు పాల్గొన్నారు.

మేరుగా నాగార్జునను సత్కరిస్తున్న కరణం వెంకటేష్

వేమూరులో మాట్లాడుతున్న మెరుగు నాగార్జున

ఉపాధి వేతనం అందక కూలీల ఆందోళన

- పూటగడవక ఇబ్బంది పడుతున్న కూలీలు
- పని వద్ద అధికారులను నిలదీస్తున్న కూలీలు
- కూలీలకు సర్ది చెప్పిన అధికారులు

ప్రజాశక్తి - రేపల్లె

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ప్రతి వారం కూలి డబ్బు చెల్లించాలి. ఒకవేళ ఆలస్యమైనా గరిష్ఠంగా 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలి. ఆ తర్వాత చెల్లిస్తే వడ్డీతో సహా జమ చేయాలని చట్టం చెబుతోంది. పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు అందకపోవడంతో కూలీలు తల్లడిల్లుతున్నారు. తమను పట్టించుకునేవారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాల చుట్టూ కన్నీరు పెడుతూ తిరుగుతున్నా చలనం లేదని అంటున్నారు. కనీస వేతనం గిట్టుబాటు కాకపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులకు వస్తున్న ఉపాధి కూలీలకు గత మూడు నెలల నుంచి వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. ఏడాది లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి హామీ పథకం పనులు జరిగినప్పటికీ పనులు చేసిన కూలీలకు పూర్తిస్థాయిలో వేతనాలు అందలేదు. డెల్టా ప్రాంతంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మాత్రమే పనులు జరిపేందుకు అవకాశం కలుగుతుంది. వారానికి ఒకసారి వేతనాలు వస్తాయని, పనులకు వస్తున్న కూలీలకు పస్తులు తప్పడంలేదు. సకాలంలో వేతనాలు అందక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి మండలంలో 3.50 లక్షల పనిదినాలు లక్ష్యంగా నిర్ణయించారు. గతేడాది వేతనాలు వారానికి లేదా నెలలోపు అందించినప్పటికీ ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి నేటి వరకూ ఉపాధి కూలీలకు వేతనాలు మంజూరు కాలేదు. మిగిలినవి ఉపాధి హామీ ద్వారా చేపట్టే పనులు, గోకులం షెడ్లకు సంబంధించి బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఉపాధి హామీ నిధులు అందకపోవడంతో పనులకు వెళ్లాలా లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంత బకాయిలను ఒకేసారి అందిస్తారా లేదా అని ఉపాధి కూలీలకు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో పనిచేసిన వారికి వేతనాలు అందకపోవడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. త్వరలో వేతన బకాయిలు విడుదల అవుతాయంటూ అధికారులు ఉపాధి కూలీలకు సర్దిచెబుతున్నారు.

అధికారులను ప్రశ్నిస్తున్న ఉపాధి కూలీలు

పదిరోజుల్లో కూలీ జమవుతుంది

ఇప్పటి వరకు 1.23లక్షల పని దినాలు జరిగాయని ఎపిఒ కె సుబ్బరాజు తెలిపారు. ఇందులో 60వేలుపైగా పని దినాలకు డబ్బులు పడ్డాయని అన్నారు. మిగతా పని దినాలకు ఒక పది రోజుల్లో వస్తాయని తెలిపారు. ఉపాధి కూలీలు అపోహలు నమ్మి పనులకు వెళ్లకుండా ఉండరాదని కోరారు. సాంకేతిక కారణాలతో డబ్బు జమ కాలేదన్నారు. పది రోజుల్లో డబ్బులు ఉపాధి కూలీల ఖాతాలో జమ అవుతాయన్నారు.

ఎపిఒ కె సుబ్బరాజు

చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు

విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - వేమూరు

వాతావరణ పరిస్థితులు మారి ఈదురు గాలులు, పిడుగులతో కలసి కురుస్తున్న వర్షాలకు ఎక్కడబడితే అక్కడ విద్యుత్తు స్తంభాలు, వైర్లు తెగిపడిపోవడం విద్యుత్తుకు అంతరాయం కలుగుతుంది. ఇలాంటి విపత్కర సమయంలో విద్యుత్ సిబ్బంది ఎక్కడికక్కడ రాత్రనకా, పగలనకా విద్యుత్తు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు విద్యుత్తు సౌకర్యాన్ని కల్పిస్తూ ఉంటారు. అంతవరకు సిబ్బంది అభినందనీయులే. కానీ మండలంలోని కోడిపురు గ్రామం నుండి పెనమర్రు గ్రామానికి వెళ్లే రహదారి మార్గం వరకు తెనాలి ఆర్ అండ్ బి రహదారి వెంట ఉన్న విద్యుత్తు తీగలు గత కొన్ని రోజులుగా క్రిందకు జారిపోయి చేతికి అందే స్థాయికి దిగజారాయి. నిత్యం విద్యుత్ సరఫరా ఈ తీగలను పశువుల కాపరులు, చిన్న పల్లలు పొరపాటున తీగలు పట్టుకుంటే పెద్ద ప్రమాదం జరుగుతుంది. ఇలాంటి ప్రమాదకర విద్యుత్ వైర్లు ఆ శాఖ సిబ్బంది, అధికారులకు కనిపించకపోవడం దురదృష్టకరం. ఈ తీగల వలన ప్రమాదం పొంచి ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగలు క్రిందకు జారిపోయిన విషయాన్ని సంబంధిత విద్యుత్తు సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాన్ని ముందుగానే గ్రహించి ఏదైనా ప్రమాదం జరగకముందే విద్యుత్ వైర్లను పైకి లాగి మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు, రైతులు కోరుచున్నారు. ఈ విషయంపై విద్యుత్తు సిబ్బందిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఎవ్వరూ అందుబాటులో లేకపోవడం గమనార్హం.

'ఏలూరి' కృషితో రూ.93.50 లక్షలు మంజూరు

- నిధులు విడుదల చేస్తూ సీఈఓ ఉత్తర్వులు
- స్మశాన వాటికలు, గ్రామీణ రోడ్లు, ప్రహరీ నిర్మాణాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషితో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ జిల్లా పరిషత్ సిఇఒ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో 19 పనులకు రూ.93.50 లక్షలు మంజూరు చేశారు. గ్రామాల్లో హిందూ, ముస్లిం, ఎస్సీ స్మశాన వాటికలు అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లు, స్మశానాల ప్రహరీ గోడల నిర్మాణాలు, మంచినీటి వసతికి కల్పించేందుకు నిధులు విడుదల చేశారు.

గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా

మార్టూరు మండలం వలపర్లలో హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి రూ.10లక్షలు, మార్టూరులోని బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశాన వాటికకు రూ.10లక్షలు, యద్దనపూడిలో పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి సైదులు ఇంటి వరకు రూ.5లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం, యద్దనపూడి మండలం గన్నవరంలో రమణాయ కుంట గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు, పర్చూరు మండలం నాగులపాలెం ముస్లిం స్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి రూ.10లక్షలు, పర్చూరు మండలం గొల్లపూడి ఎస్టి కాలనీలో మంచినీటి వసతికి రూ.3 లక్షలు, ఉప్పుటూరులో హెూమియో వైద్యశాల భవన నిర్మాణానికి రూ.10 లక్షలు, ఇంకొల్లు మండలం పూసపాడులో బాపినీడు కుంట గ్రావెల్ రోడ్డుకు రూ.4 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి తిమిడ్తపాడు గ్రావెల్ రోడ్డుకు రూ.3.50 లక్షలు, పూసపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు నుంచి స్వర్ణ కెనాల్ గ్రావెల్ రోడ్డుకు రూ.3 లక్షలు, చిన్నగంజాం మండలం చింతగుంపల హిందూ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, చింతగుంపల ఎస్సీ స్మశాన వాటికకు రూ.5 లక్షలు, కడవకుదురు, ఒంగోలు, చీరాల డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, కారంచేడు ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10లక్షలు, కారంచేడు కుంట డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధికి నోచుకోలేదని టిడిపి నాయకులు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంలో మంత్రులతో తనకున్న పరిచయం, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి నిధులు భారీగా తీసుకొస్తున్నట్లు తెలిపారు.

ప్రహరీ నిర్మించనున్న వలపర్లలోని స్మశాన స్థలం

యోగాతో మంచి ఆరోగ్యం

ప్రజాశక్తి - అద్దంకి

మానవ దైనందిని జీవితంలో యోగా ద్వారా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత సమకూరుతుందని ఎంపిడిఒ బి సింగయ్య పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 2వ రోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు నిర్వహించారు. మరో మూడు రోజులపాటు రెండు బ్యాచులుగా 100 మందికిపైగా పాల్గొన్నారు.

జూన్ 12న వితంతు పెన్షన్ల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాల్లో వితంతు పింఛన్లు పట్టణంలో 88, మండల పరిధిలో 30, బల్లికురవ మండలంలో 83, జె పంగులూరు మండలంలో 77, కొరిశపాడు మండలంలో 50, సంతమాగులూరు మండలంలో 74 వితంతు పింఛన్లు జూన్ 12న పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అమృతలూరు : మండలంలోని మోపరు పంచాయతీ కార్యాలయంలో యోగ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మారుతి శేషమాంబ యోగా శిక్షణ ఇచ్చారు. పరిశుభ్రత పాటించటం ద్వారా అంటు వ్యాధులు ప్రబల కుండా ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

పర్చూరు : ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఈఒపీఆర్డి కె సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని అడుసుమల్లిలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ తరగతులు రెండో రోజు శుక్రవారం కూడా కొనసాగించారు. శిక్షణలో పాల్గొన్న వాళ్ళకి జూన్ 2న యోగపై యువతీ, యువకులకు పోటీ నిర్వహిస్తారని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యక్తుల పేర్లు నమోదు చేశారు.

సరుకులు సక్రమంగా అందించాలి

ప్రజాశక్తి - పంగులూరు

రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు అందవలసిన సరుకులు సక్రమంగా అందిం చాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు పి సింగారావు అన్నారు. స్థానిక రేషన్ షాపును ఆయన శుక్రవారం పరిశీలించారు. షాపు లో 14,896 కార్డులు ఉన్నా యని చెప్పారు. మండలంలో 34 రేషన్ షాపులు ఉన్నా యని, అన్ని షాపులను శనివారం లోపు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఆయన వెంట కార్యాలయ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న పంగులూరు తహశీల్దారు పి సింగారావు

బాపట్ల : రేషన్ షాపుల ద్వారా ప్రజలకు జూన్ 1 నుండి బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దారు షేక్ సలీమా తెలిపారు. పట్టణం, మండలంలోని రేషన్ షాపుల్లో ప్రజా పంపిణీకి జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. రేషన్ షాపుల్లో స్టాక్ వివరాలు తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ఆమె వెంట సిఎస్ డిటి ఫణి కుమార్ పాల్గొన్నారు.

కగార్ ఆపరేషన్ పేరుతో మారణకాండ

ప్రజాశక్తి - చీరాల

అటవీ ఖనిజ సంపదను విదేశీ కంపెనీలకు దోచి పెట్టడం కోసం దేశ పౌరులను కాగర్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా హత్యలు చేస్తోందని, అందులో భాగంగానే సజ్జా వెంకట నాగేశ్వరరావు హత్య చేయబడ్డారని అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు బొప్పూడి అంజమ్మ పేర్కొన్నారు. మండలంలోని జాండ్రపేటలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధు మిత్రుల సంఘం ఆధ్వర్యంలో వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ శుక్రవారం నిర్వహించారు. సభలో నాగేశ్వరరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని, అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కొండారెడ్డి మాట్లాడుతూ రూ.లక్షల కోట్ల విలువైన అటవీ ఖనిజ సంపదను నిరంతరం కాపాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీలను, వారికి మద్దతిస్తున్న మావోయిస్టులను ఎదురు కాల్పులు పేరుతో హత్యలు చేస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో దేశంలో మారణకాండకు తెరలేపిందన్నారు. పౌర హక్కుల సంఘం నాయకులు చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎదురు కాల్పులు పేరుతో మావోయిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు, సజ్జా వెంకట నాగేశ్వరరావు, లలిత, విజయలక్ష్మి, రాకేష్ తోసహా 28 మందిని పైశాచికంగా హత్య చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం 1.27లక్షల చెట్లు తొలగించడానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేయటం అందులో భాగమేనని పేర్కొన్నారు. ఎదురు కాల్పులు పేరుతో చంపబడిన దేశ పౌరుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇప్పించాలని అత్యున్నత న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ కుటుంబ సభ్యులకు మరణించిన వారి చివరి చూపు చూడడానికి అవకాశం ఇవ్వనంత నిరంకుశత్వంగా రాజ్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యం తోపాటు న్యాయ వ్యవస్థపై కూడా పౌరుల హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యక్రమలో హైకోర్టు న్యాయవాది యుడి భీమ్ రావు, విరసం నేత అరసవల్లి కృష్ణ, చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్, రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు, బిసి ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మేకల ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వై వెంకటేశ్వర్లు, నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ రవిచంద్ర, ప్రొఫెసర్ కారుమంచి విజయ కుమార్, భారత్ బచావో నవజ్యోతి పాల్గొన్నారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న అంజమ్మ

అనుమతి ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎండియు వాహనాలు రద్దు చేయడంతో నిత్యవసర సరుకులను జూన్ 1నుండి రేషన్ షాపు డీలర్లు సరుకులు సరఫరా చేస్తారని తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఎంపీపీ వై ఎలమంద అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 43 రేషన్ షాపులు ఉన్నట్లు తెలిపారు. రేషన్ షాపులో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుండి రాత్రి 8 వరకు డీలర్లు సరుకులు పంపిణీ చేస్తారని అన్నారు. 65ఏళ్లు దాటిన వారికి, దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్లు సరుకులు సరఫరా చేస్తారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ మొదలైనందున రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎఒ లావణ్య తెలిపారు. మొక్కజొన్న పైరుకు కనీస మద్దతు ధర ఉండడంతో ఈ ఏడాది రైతులు మొక్కజొన్న పైరు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రైతులు అనుమతి పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. కౌలు రైతులందరూ కార్డులు పొందాలని అన్నారు. డిస్టిక్ మినరల్ పండ్ కింద సీసీ రోడ్లు నిర్మించేందుకు మండలానికి రూ.1.60కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. యోగాంధ్రలో భాగంగా విశాఖపట్నంలో 5లక్షల మందితో యోగా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు. మండలంలో ఈపాటికే 8500 మందికి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో విద్యుత్, అటవీ, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు హాజరు కాకపోవడాన్ని సభ్యులు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి వై యలమంద

వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

వివాహ వేడుకల్లో నేతలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంంలోని బోడవాడ గ్రామ వైసీపీ నాయకులు జంగా ఎలీషా బాబు, రత్నావల్లీ వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. నూతన వధూవరులను వైసిపి విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, బాపట్ల పార్లమెంట్ మాజీ సభ్యులు జెడి శీలం, యువనాయకులు గర్నెపూడి రవిచందు (సన్ని), కట్టా రత్నారాజు, కురాకుల ఇస్సాకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ద్రోణాదుల సర్పంచ్ వంకాయలపాటి భాగ్యరావు, గేరా మాణిక్యరావు, బండి రాంబాబు, మెరిప్రోలు బెనర్జీ, మైలా చిన్న నాగేశ్వరరావు, పాదర్తి ప్రకాష్, మాచవరపు రవి, నూకతోటి శామ్యూల్, గోగుమల్ల కోర్నెలూ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను చక్కబెడుతున్న ఎస్ఐ అమరవర్ధన్

ట్రాఫిక్‌పై దృష్టిపెట్టిన ఎస్ఐ

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక పోలీసు స్టేషన్ ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ జె అమరవర్ధన్ శుక్రవారం కొల్లూరు సెంటర్లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. సెంటర్‌లో రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లోపల ఏ విధమైన వాహనాలు నిలపరాదని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో బోల్తాపడ్డ లారీ, బొలెరో

లారీ, బొలెరో ఢీకొని డ్రైవర్లకు గాయాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

కృష్ణాజిల్లా మచిలీపట్నం వైపు నుండి నెల్లూరు వైపుకు మామిడికాయల లోడ్ కోసం వెళ్తున్న బొలెరో వాహనం బాపట్ల వైపు నుండి చెరుకుపల్లి వైపుకు వస్తున్న ప్రోక్లైన్ కలిగిన లారీని కుంచాల వారిపాలెం ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్ వద్ద బలంగా డి కొనడంతో బొలెరో డ్రైవర్ దుర్గారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. బొలెరోలో ఉన్న మరొక వ్యక్తి చంద్రమౌళికి స్వల్ప గాయాలయ్యాయి. లారీ నడుపుకున్న డ్రైవర్ పగడం సుబ్బారెడ్డికి గాయాల కావడంతో చెరుకుపల్లి సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిర్వహించారు. తీవ్ర గాయాలైన బొలెరో డ్రైవర్ దుర్గారావుకు పిట్టలవానిపాలెం ప్రభుత్వ వైద్యశాల్లో ప్రాథమిక చికిత్స అనంతరం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నీటి తీరువా పన్ను వసూలు చేయాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలో రైతుల వద్ద పేరుకుపోయిన నీటి తీరువా పన్ను వెంటనే వసూలు చేయాలని తహశీల్దారు కె రవిబాబు విఆర్ఒలకు శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు. రూ.53.58లక్షల డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.3.70లక్షలు మాత్రమే రైతులు వద్ద పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో రైతులకు నీటి తీరువా డిమాండ్ నోటీసులు అందజేసినట్లు తెలిపారు. రైతులు వారి సమీపంలోని సచివాలయంలో డిజిటల్ అసిస్టెంటుకు ఎకరానికి రూ.200 చెల్లించి రసీదు పొందాలని అన్నారు. అందుకు నీటి సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల నాయకులు నీటి తీరువా పన్ను వసూలుకు సహకరించాలని కోరారు.

బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్లను బాలకార్మిక రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారు లకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్ట రేట్లోని కలెక్టర్ ఛాంబర్లో బాల కార్మికుల నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ మాసాన్ని చైల్డ్ డ్రైవ్ మాసంగా ఎన్‌సి పిసిఆర్ సూచనల మేరకు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. 2009వ సంవత్సరంలో విద్యాహక్కు చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలం దరూ విద్యాభ్యాసం చేయాలని పార్లమెంటులో సవరణ చేయడం జరిగిందని తెలిపారు. 2016 సంవత్సరంలో చైల్డ్ లేబర్ రెగ్యులరైజేషన్ అండ్ ప్రొహిబిషన్ యాక్ట్ తీసుకురావడం జరిగింద న్నారు. ఈ ప్రకారంగా 14 సంవత్సరాలలోపు పిల్లలు కార్మికులుగా పని చేయకూడదని తెలిపారు. 2002 సంవత్సరం నుండి జిల్లాలో డిటిఎఫ్ ఏర్పాటు చేసి ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తూ చైల్డ్ లేబర్ ను తగ్గించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రానైట్ క్వారీలు, ఇసుక రీచ్ లు, ఫ్యాక్టరీలు, హేచరీస్, జిడిపప్పు, చేపలు, రొయ్యలు ప్రాసెసింగ్ కేంద్రాల వద్ద, హెూటల్స్, షాపులు, రిసార్ట్ లలో తనిఖీ చేయాలని ఆయన అన్నారు. అక్కడ పనిచేసే 14 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పనిలో పెట్టిన వ్యక్తుల యొక్క వివరాలు తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ప్రజలు ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని ఆయన తెలిపారు. వివరాలు తెలిపిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని అన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లను జిల్లా అధికారుల గ్రూపులో ఉంచాలని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో లేబర్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, పిల్లల సంరక్షణాధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

టిబి రహిత సమాజాన్ని నిర్మించాలి: జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిబి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో శు క్రవారం టిబి ఫోరం, టిబి ముక్తి భారత్ అభి యాన్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిబి ముక్తి భారత్ అభియాన్ వాల్ పోస్టర్లను జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ 2023 లో ప్రకాశం జిల్లాలో టిబి రహిత పంచాయతీగా గుర్తించిన ఏడు పంచాయితీలకు కాంస్య విగ్రహం, 2024 సంవత్సరంలో సిల్వర్ విగ్రహాలను ఏడు పంచాయితీలకు జెసి అందజేశారు. మిగిలిన 65 పంచాయితీలకు కాంస్య బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టి.బి.వ్యాధిపై అనుమానం ఉన్న ప్రజలందరూ టిబి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, టిబి రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ శ్రీవాణి, జిజిహెచ్ ఊపిరితిత్తుల విభాగాధిపతి డాక్టర్ రంజిత్ బాషా, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఊపిరితిత్తుల విభాగాధిపతి డాక్టర్ జహంగీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

రాజకీయ పార్టీలకు సూచించిన ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకునేలా అవగాహన కల్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న కోరారు. స్థానిక ఒంగోలు ఆర్డీవో కార్యాలయం లో ఒంగోలు నియోజకవర్గ రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం సమావేశం నిర్వహించామని, ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోనివారు వెంటనే చేసుకోవాలని కోరారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోని వారి ఓట్లు తొలగిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, శివప్రసాద్, ఒంగోలు డిటి అశోక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, టిడిపి ప్రతినిధి స్వరూప్, కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, జనసేన ప్రతినిధి రాయపాటి అరుణ, బిజెపి ప్రతినిధి గుర్రం సత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న

మగ్గంవర్క్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళలకు మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ డిజైన్‌లో ఉచిత శిక్షణ జూన్ 25 నుంచి జులై 25 వరకు ఇస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ మహిళలందరూ శిక్షణకు అర్హులేనని తెలిపారు. శిక్షణ పొందే మహిళల వయస్సు 19 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. శిక్షణ సమయంలో భోజనం, వసతి కల్పిస్తామ న్నారు. వివరాలకు 8309915577, 18003098039 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎయిర్‌పోర్టుకు భూసేకరణ వేగవంతం

జేసిని కోరిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు విమానాశ్రయ భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు సూచించారు. స్థానిక రాంనగర్ 2వ లైన్‌లోని ఎంపి కార్యాలయంలో శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని జెసి ఆర్.గోపాలకృష్ణ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వీరు పలు విషయాలు చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు సంబంధించిన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జెసికి సూచించారు. అదేవిధంగా పశ్చిమ వైపు బైపాస్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్‌ను కోరారు. ఒంగోలు నగరంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే భూములు లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. అవసరమైన కేంద్ర రైల్వే శాఖ అధికారులతో మాట్లాడ తామని తెలియజేశారు. స్పం దించిన జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లా డుతూ ఒంగోలు ఎయిర్‌పోర్ట్ భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పశ్చిమ బైపాస్ నిర్మాణం, భూసేకరణ చర్యలపై అధికారులతో చర్చించామ న్నారు. ఒంగోలు నగరంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే భూముల సమస్యను త్వరగా పరిష్కరిస్తామని ఎంపి మాగుంటకు జెసి గోపాలకృష్ణ హామీ ఇచ్చారు.

మాగుంటను కలిసిన బిఎస్ఎన్ఎల్ జిఎం

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని బిఎస్ ఎన్ఎల్ జనరల్ మేనేజర్ కిశోర్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా బిఎస్ ఎన్ఎల్ జిఎం మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టు వద్ద టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏర్పాటు చేసేందుకు పోర్టు సెక్రటరీ ఆదిత్య ప్రవీణ్‌తో మాట్లాడాలని కోరారు. ఎంపి మాట్లాడుతూ జిల్లాలో కొత్త టవర్ల ఏర్పాటుపై కేంద్ర సమాచార, మంత్రిత్వ శాఖతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. రామాయపట్నం వద్ద టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏర్పాటుపై ఆదిత్య ప్రవీణ్‌తో ఫోన్‌లో మాట్లాడి పెండింగ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బిఎస్ ఎన్ఎల్ అధికారులు శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

ఎంపితో బిఎస్ఎన్ఎల్ జిఎం

చౌక దుకాణాల వద్దే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రేషన్ కార్డుల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి నిత్యావసర సరుకులను చౌక దుకాణాల వద్దనే ప్రజలకు పంపిణీ చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాలశాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి శుక్రవారం సంయుక్తంగా వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. చౌక దుకాణాల లైసెన్స్ లు సంబంధిత దస్త్రాల పరిశీలన ఈనెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. దుకాణాల వద్దనే సరుకుల పంపిణీ ఉంటుందనే విషయంపై విస్తతమైన ప్రచారం చేయాలన్నారు. దుకాణాలలోని ఇ-పాస్, వెయింగ్ మిషన్లను తూనికలు కొలతలశాఖ అధికారులు బందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాలు నిండిన వద్ధులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు డీలర్లు వెళ్లి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను విధిగా పాటించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 4.70 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యన్నారు. అందులో వృద్ధులు, దివ్యాం గులైన లబ్ధిదారులు 67,800 మంది ఉన్నారన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్ పాల్గొన్నారు.

కలెక్టర్ జె.వెంకటమురళి